**Series : EFGH/S**

**SET ~ 4**

Roll No.

**Q.P. Code** **11/S**

Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

# తెలుగు

# TELUGU

*సమయం : **3** గంటలు* *మొత్తం మార్కులు : **80***

*Time allowed : **3** hours* *Maximum Marks : **80***

| **గమనిక/NOTE** | # |
|---|---|
| (I) | ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **19** పుటలు ఉన్నాయో లేదో చూడండి.<br>Please check that this question paper contains **19** printed pages**.** |
| (II) | విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన ప్రశ్న పత్రం కోడ్ సంఖ్య సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.<br>Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate. |
| (III) | **17** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.<br>Please check that this question paper contains **17** questions. |
| (IV) | **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్న పత్రంలో వరుస సంఖ్యను రాయండి.**<br>**Please write down the Serial Number of the question in the answer-book at the given place before attempting it.** |
| (V) | ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటయించడం జరిగింది. ప్రశ్న పత్రం ఉదయం 10.15 ని. కు. ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.<br>15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the candidates will read the question paper only and will not write any answer on the answer-book during this period. |

**General Instructions :**

(i) *Question paper is divided in 4 Sections.*

(ii) *It has 17 questions.*

(iii) *Section A has 1 queston from 1 to 1.*

(iv) *Section B has 2 questions from 2 to 3.*

(v) *Section C has 7 questions from 4 to 10.*

(vi) *Section D has 7 questions from 11 to 17.*

(vii) *Attempt questions as per specific instructions.*

(viii) *Write Question No. in answer book before attempting it.*

**సాధారణ సూచనలు** :

(i) ప్రశ్నపత్రంలో 4 విభాగాలున్నాయి.

(ii) ఇందులో 17 ప్రశ్నలున్నాయి.

(iii) విభాగం ఎ లో 1 నుండి 1 వరకు మొత్తం 1 ప్రశ్న వుంది.

(iv) విభాగం బి లో 2 నుండి 3 వరకు మొత్తం 2 ప్రశ్నలున్నాయి.

(v) విభాగం సి లో 4 నుండి 10 వరకు మొత్తం 7 ప్రశ్నలున్నాయి.

(vi) విభాగం డి లో 11 నుండి 17 వరకు మొత్తం 7 ప్రశ్నలున్నాయి.

(vii) ప్రశ్నలను నిర్దేశిత సూచనలను అనుసరించి రాయండి.

(viii) జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.

## విభాగం ఎ (Section A)

1. కింది గద్యాంశాలను చదివి, **ఒక** దానికి కింద ఇవ్వబడిన ప్రశ్నలకు, సరియైన జవాబులను గుర్తించి రాయండి : *5×2=10*

(A) జీవితం, పర్యావరణాల అనుబంధం ప్రగాఢమైనది. సమస్త ప్రాణికోటి జీవితం పర్యావరణంపై ఎంతగానో ఆధారపడి ఉంటుంది. మన శరీరం, బుద్ధి, శక్తియుక్తులు, అనేక విశిష్ట లక్షణాలన్నీ పర్యావరణం మూలానే రూపుదిద్దుకొని, వృద్ధిచెంది, సుస్థితిని పొందుతున్నాయి. నిజానికి ప్రాణికోటి జీవనం, పర్యావరణం ఎంత సన్నిహితంగా ఉంటాయంటే, ఆరెండింటి పరస్పర సుస్థితి తప్పనిసరి.

మానవులకు జీవాన్ని ప్రసాదించి, పరిపోషించేందుకు ప్రకృతి మనకు అనుగ్రహించిన రక్షణకవచమే పర్యావరణం. ప్రకృతి వనరులే పర్యావరణానికి మూలకందం. అడవులు, నేల, కొండలు, నదులు, నీటి ఊటలు, ఎడారులు, విశాలమైనబయళ్ళు, లోయలు, రంగు రంగుల పక్షులు, జంతువులు, పరిశుద్ధజలాలతో నిండిన నదులు, ప్రవాహాలు ప్రకృతిలో సమృద్ధంగానెలకొని ఉన్నాయి. వీటితోపాటు సుగంధవాయు వీచికలు, ప్రాణశక్తినిచ్చే వర్షాలను కురిపించే మేఘాలతో ప్రకృతి వనరులు నిండి ఉన్నాయి. మానవాళికి ఐశ్వర్యాభివృద్ధులను, మనశ్శాంతిని – ప్రకల్పించేందుకు సంతులితమైన పర్యావరణాన్ని ప్రకృతే – అనుగ్రహిస్తుంది. అయితే ప్రకృతి యొక్క ఈ సమతుల్యత – క్రమేపి దెబ్బతింటున్నది. ఆశ్చర్యమేమిటంటే మానవులు ప్రకృతి ప్రసాదించిన వనరులను ముందుచూపు లేకుండా అనాలోచితంగా – దోచుకోవడం వల్ల పర్యావరణ వ్యవస్థ మొత్తం తన సమతుల్యతను – కోల్పోతున్నది. ఇందువల్ల

వందలాది సంవత్సరాల మునుపటి – మంచుయుగం పునరావృతం కావటమో, ఉత్తరదక్షిణ – ధృవాలలోని దట్టమైన మంచుపొరలన్ని కరిగిపోయి పట్టణాలను, అడవులను, పర్వతాలను, జంతుజాలాన్ని, క్రిమికీటకాలను విధ్వంసకర తరంగాలు ముంచెత్తివేసే ప్రమాదం పొంచి ఉన్నది. వాతావరణ కాలుష్యం, సమతుల్యత లేకపోవడం అన్న దుస్థితులు మనమే చేజేతులాచేసిన అకృత్యఫలాలనిచెప్పాలి. ఈ సమతుల్యతా లోపం వల్ల భూ, వాయు, జల, శబ్దకాలుష్యాలూ – ఏర్పడుతున్నాయి. వాతావరణ కాలుష్యం వల్ల ఊపిరితిత్తుల వ్యాధులు, గుండె జబ్బులు, ఉదరరోగాలు, చూపు, వినికిడి తగ్గిపోవడం, మానసిక ఆందోళనలు, ఒత్తిడి మూలాన – సంభవించే ఇతర వ్యాధులు కలుగుతాయి. భూమిపై మానవాళి – మనుగడ నిమిత్తం ప్రకృతికి, జీవజాలానికి మధ్య ఒక చక్కని సమతుల్యత, సమన్వయం సాధింపబడాలని – మనందరికీ తెలుసు. భూమి సమస్తం పైరు పొలాలతో నిండిపోకుండా ఉండేందుకు శాకాహారులైన జంతువులు - ఆవశ్యకమవుతాయి. ఆజంతువుల సంఖ్యను నియంత్రించేందుకు – మాంసభుక్కులైన జంతువులుండటం వల్ల సమతుల్యత – సాధింపబడుతున్నది.

**ప్రశ్నలు :**

(i) సమస్త ప్రాణికోటి జీవితం దేనిపై ఆధారపడి ఉంటుంది.

(A) పర్యావరణం

(B) జంతుజాలం

(C) పక్షిజాలం

(D) శక్తియుక్తులు

(ii) పర్యావరణంకు మూలకందం అనదగినవి ఏవి ?

(A) ప్రకృతివనరులు

(B) మానసిక ఆందోళన

(C) పరిశుద్ధజలాలతో నిండిననదులు

(D) A, C

(iii) మానవుని అకృత్యాలకు ఫలితం ఏమిటి ?

(A) భూమి సమస్త పైరు పొలాలతో నిండడం

(B) ప్రకృతికి, జీవజలాలకి సమతుల్యత

(C) సమతుల్యతలోపించడం

(D) పరిశుద్ధజలాలు

(iv) భూమి సమస్తం పైరు పొలాలతో నిండిపోకుండా ఉండేందుకు అవసరమయ్యేవి

(A) మాంసాహార జంతువులు

(B) ఉభయచరాలు

(C) సరీసృపాలు

(D) శాకాహార జంతువులు

(v) 'మూలకందం' – ఈ జాతీయానికి అర్థం రాయండి

(A) ప్రధానలోపం

(B) ప్రధాన ఆధారం

(C) ప్రముఖదినం

(D) ప్రాముఖ్యతలోపించడం

**లేదా (OR)**

(B) మగద రాజ్యంలో క్రీ.పూ. 304 వ సంవత్సరం చైత్రమాసం శుక్లపక్ష అష్టమి నాడు అశోకుడు జర్మించాడు. అశోకుని తండ్రిపేరు బిందుసారుడు. ఇతను మగధ రాజ్యానికి రాజుగా ఉండేవాడు. తల్లి సుభద్రాంగి. మగధ రాజ్యవు పట్టపురాణి రాజకుమారుడి పుట్టుకతో రాజ్యంలో సంబరాలు చేసుకున్నారు. ఖజానా నుండి ధనం తీసి పేదలకు పంచారు అన్నదానాలు, వస్త్రదానాలు చేసారు. రాజకుమారుడి జననంతో తల్లి సుభద్రాంగి కష్టాలు, ఇబ్బందులు తొలగిపోయాయి. శోకాలు తొలగిపోవడంతో తల్లిదండ్రులు రాజకుమారుడికి అశోకగా పేరు పెట్టారు. వారసత్వ సంప్రదాయం ప్రకారం బిందుసారుడు పెద్దకొడుకైన సుసీమను సింహాసనంపై కూర్చోపెట్టాలనుకున్నాడు. సుసీమ మంచి ప్రవర్తన కలిగిన వాడు కాదు మంత్రులు, సభికులతో కఠినంగా ఉంటాడు. ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తాడు. దీనితో సుసీమను రాజుగా చేయడానికి మంత్రులు సభికులు ఇష్టపడలేదు తెలివితేటలు సేనపై పట్టున్న అశోకుడిని సింహాసనంపై కూర్చోబెట్టాలని రాజుకు మంత్రులు సలహా ఇచ్చారు వారి సలహాలను మన్నించడంతో పాటు అశోకుడి ప్రతిభను గుర్తించిన తండ్రి అశోకునికి పట్టాభిషేకం చేయించి సింహాసనంపై కూర్చోబెట్టాడు. అప్పుడు అశోకుని వయస్సు 34 ఏళ్ళు. అశోకుడు అసంఘిమిత్రను వివాహం చేసుకున్నాడు. వీరికి మహేంద్ర, సంఘమిత్ర సంతానం. రాజుననే గర్వంలేకుండా పేద, ధనిక, కుల, మతభేదాలు లేకుండా అశోకచక్రవర్తి అందరినీ సమానంగా చూడడంతో ప్రజల హృదయాల్లో నిలచిపోయాడు. "నేను భోజనం

చేస్తున్నా రాజదర్బారులో ఉన్నా పడకగదిలో ఉన్నా, మరెక్కడున్నా ప్రజలు తమ కష్టాలను, సమస్యలను నాకు తెలపవచ్చు. నేను అన్నివేళలా ప్రజలకు అందుబాటులో ఉంటాను సర్వజనులకు మేలు చేయడమే నాకర్తవ్యం'' అని ప్రజల మధ్య అశోకచక్రవర్తి ప్రకటించాడు. ప్రజాసేవకు మించిన మరో పని తనకులేదని అశోకుడు తరచూచెప్పేవాడు ప్రజలకు సేవచేయడమే పనిగా పెట్టుకోవాలని తన పరిధిలోని రాజులకు, ఉపరాజులకు, అధికారులకు అశోకుడు ఆదేశించాడు. ప్రజలనుండి భారీగా పన్నులు వసూలు చేయవద్దన్నాడు. ఈ విధంగా మగధ సామ్రాజ్యాన్ని అశోకుడు అప్రతిహాసంగా పరిపాలించాడు. కళింగయుద్ధం అశోకచక్రవర్తి జీవితాన్నే మార్చివేసింది. మౌర్యసామ్రాజ్యంలో భాగంగా ఉన్న కళింగదేశాన్ని కళింగులు స్వతంత్ర్య రాజ్యంగా ప్రకటించుకున్నారు. దీనితో కళింగ రాజ్యాన్ని తనరాజ్యంలో విలీనం చేయడానికి అశోకచక్రవర్తి కళింగ యుద్ధం చేశాడు. ఈ యుద్ధంలో రక్తం ఏరులై ప్రవహించింది. లక్షల సంఖ్యలో సైనికులు క్షతగాత్రులయ్యారు. యుద్ధంలో అశోకచక్రవర్తి గెలిచినప్పటికి జరిగిన రక్తపాతం చూసి చలించిపోయాడు. నలుదిశలా చెల్లాచెదురుగా పడి ఉన్న సైనికుల మృతదేహ దృశ్యాలు అతని హృదయయాన్ని కదిలించాయి. అశోకునిలో దయాగుణం వెలుగు చూసింది. ''శత్రువులను హింసతోకాదు, ప్రేమతోగెలవాలని, ఆయుధాల శక్తిపై నడచే రాజ్యాలు, రాజ్య భవనాలు ఇసుకభవంతుల్లా త్వరగానే కుప్పకూలు తాయని, అహింస, స్నేహం, కరుణ విధానంతో నడిచే సామ్రాజ్యం యుగయుగాల వరకు నిలిచిపోతుందని''

ధర్మభిక్షువు చేసిన ప్రవచనాలలో సత్యాన్ని గ్రహించి ఆయుధాలను త్యజించి అహింసా మార్గంవైపు నడిచాడు. బౌద్ధ ధర్మాన్ని స్వీకరించి ప్రజలను అహింస, మంచి మార్గంలో నడిపించడానికి దేశ విదేశాలలో బుద్ధుని బోధనలను ప్రచారం చేశాడు. తన కుమారుడు మహేంద్ర, కుమార్తె సంఘమిత్రలను బుద్ధుని బోధనలను ప్రచారం చేయడానికి విదేశాలకు పంపించాడు. బుద్ధగయ, లుంబినీ, కుశినగర్, సారనాథ్ వంటి ప్రదేశాలలో సకుటుంబ సమేతంగా మంత్రులతో కలసి యాత్రలు చేశాడు. ధర్మప్రచారం చేస్తూనే ఒకవైపు ప్రజల ఆకలి తీర్చడానికి రోడ్లకు ఇరువైపులా పండ్ల మొక్కలు నాటించాడు సాగు, తాగునీటి కష్టాలు తీర్చడానికి బావులు తవ్వించాడు. పశువులకు, మనుషులకు వేర్వేరుగా వైద్యశాలలు కట్టించాడు. ధార్మిక యజ్ఞాలపేరిట జరుగుతున్న జంతుబలిని నిషేధించాడు అన్ని ధర్మాల అభివృద్ధికి, ప్రచారానికి సమాన అవకాశాలు కల్పించాడు. మతసామరస్య పితామహునిగా నిలిచాడు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం ద్వారా అశోకుడు తనపేరుకు సార్థకత చేకూర్చి మహనీయుడయ్యాడు.

**ప్రశ్నలు :**

(i) అశోకుని కుమార్తె పేరు ఏమిటి ?

(A) అసంఘిమిత్ర

(B) సుభద్రాంగీ

(C) సుసీమ

(D) సంఘమిత్ర

(ii) ఏ యుద్ధం అశోకచక్రవర్తిని అహింసవైపు నడిపించింది ?

(A) కురుక్షేత్ర యుద్ధం

(B) కళింగ యుద్ధం

(C) తళ్ళికోట యుద్ధం

(D) పానిపట్టు యుద్ధం

(iii) అశోకుడు ఏ సామ్రాజ్యాన్ని అప్రతిహాసంగా పరిపాలించాడు ?

(A) విజయనగర సామ్రాజ్యం

(B) మగధ సామ్రాజ్యం

(C) పాటలీపుత్ర సామ్రాజ్యం

(D) కోసల రాజ్యం

(iv) అశోకచక్రవర్తి అన్నగారి పేరు ఏమిటి ?

(A) సుదాముడు

(B) సుసీమ

(C) చిత్రసేనుడు

(D) మహేంద్రుడు

(v) అశోకుని భార్యపేరు ?

(A) మిత్రవింద

(B) చిత్రాంగి

(C) అసంఘిమిత్ర

(D) ఆనంది

## విభాగం బి (Section B)

**2.** కింది విషయాన్ని వివరిస్తూ మిత్రుడికి/మిత్రురాలికి లేఖ రాయండి : *1×5=5*

(a) ‘కర్నూలు’ లోని కేశవ్ మెమోరియల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ‘పల్లవి’ తన పాఠశాలలో జరిగిన ‘మాతృభాషా దినోత్సవం’ గురించి వివరిస్తూ, ‘మధనాపురం’ లోని సావిత్రీబాయి పూలే బాలికల పాఠశాలలో చదువుతున్న తన మిత్రురాలు ‘ధరణికి’ రాసినట్లుగా లేఖ రాయండి.

**లేదా (OR)**

(b) మీ ప్రాంతంలో మీరు ఎదుర్కొంటున్న నీటి సమస్యను గురించి వివరిస్తూ, పత్రికా సంపాదకునికి లేఖ రాయండి.

**3.** కింది వాటిలో ఏదైనా **ఒక** అంశాన్ని గురించి సుమారు 200 పదాలకు మించకుండా వ్యాసం రాయండి : *1×8=8*

(i) అంతర్జాలం

(ii) అడవుల సంరక్షణ

(iii) నీకునచ్చిన క్రీడాకారుడు

(iv) జనాభా సమస్య

## విభాగం సి (Section C)

**4.** సంధులకు చెందిన కింది వాటిలో **నాలుగు** ప్రశ్నలకు, సరైన జవాబులను గుర్తించి రాయండి : *4×1=4*

(i) ''కర్మధారయము లందు 'ము' వర్ణకమునకు పుం, పు లగు'' ఈ సూత్రం ఏ సంధికి చెందింది ?

(A) పుంప్వాదేశ సంధి (B) పడ్వాది సంధి

(C) ద్విరుక్తటకార సంధి (D) గసడదవాదేశ సంధి

(ii) 'చిగురుటాకు' – ఈ పదం ఏ సంధికి చెందింది ?

(A) గనడదవాదేశ సంధి (B) ద్విరుక్తటకార సంధి

(C) టుగాగమ సంధి (D) రుగాగమ సంధి

(iii) ''కుఱు, చిఱు, కడు, నడు, నిడు శబ్దముల ఱ, డ లకు అచ్చు పరమగునపుడు ద్విరుక్తటకారంబగు'' – ఈ సూత్రానికి ఉదాహరణ ఏది ?

(A) కష్టంపడి (B) వాడుగొట్టె

(C) నిట్టూర్పు (D) జవరాలు

(iv) 'వారువోయిరి' – ఈ పదం ఏ సంధికి చెందింది ?

(A) ద్విరుక్తటకార సంధి (B) టుగాగమ సంధి

(C) గనడదవాదేశ సంధి (D) పుంప్వాదేశ సంధి

(v) 'పడ్వాదులు' అనగా ?

(A) పడు, పట్టు, పాటు మొదలైనవి

(B) ఏ, ఓ, అర్ లు

(C) ఐ, ఔ లు

(D) ఆ, ఈ, ఏ లు

**5.** ఛందస్సుకు చెందిన కింది వాటిలో **నాలుగు** ప్రశ్నలకు, సరైన జవాబులను గుర్తించి రాయండి : *4×1=4*

"మా సర్దారుడు తొందరన్ బడియసన్మార్గంబునన్ బోయె, నీ"

(i) పై పద్యపాదంలోని గణాలు ఏవి ?

(A) స-భ-ర-న-మ-య-వ

(B) మ-స-జ-స-త-త-గ

(C) భ-ర-న-భ-భ-ర-వ

(D) న-జ-భ-జ-జ-జ-ర

(ii) పై పద్యపాదంలో గల యతిమైత్రి అక్షరాలు ?

(A) మా-న్మా

(B) మా-స

(C) మా-ర్గం

(D) మా-బు

(iii) పై పద్యపాదం ఏ వృత్త పద్యానికి చెందింది ?

(A) ఉత్పలమాల

(B) శార్దూలం

(C) చంపకమాల

(D) మత్తేభం

(iv) పై పద్యపాదంలో మూడక్షరాల గణాలు ఎన్ని ?

(A) 5 (B) 6

(C) 4 (D) 7

(v) పై పద్యపాదంలో మొత్తం అక్షరాలు ఎన్ని ?

(A) 18 అక్షరాలు (B) 19 అక్షరాలు

(C) 20 అక్షరాలు (D) 21 అక్షరాలు

**6.** సమాసాలకు చెందిన కింది వాటిలో **రెండు** ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించిరాయండి : *2×1=2*

(i) ''ఒక వస్తువులో మరొకవస్తు ధర్మాన్ని ఆరోపించినచో'' దాన్ని ఏ సమాసం అంటారు ?

(A) బహువ్రీహి సమాసం

(B) ద్వంద్వ సమాసం

(C) ద్విగు సమాసం

(D) రూపక సమాసం

(ii) 'వెయ్యి సంవత్సరాలు' – ఈ పదం ఏ సమాసానికి చెందింది ?

(A) రూపక సమాసం

(B) బహువ్రీహి సమాసం

(C) ద్విగు సమాసం

(D) ద్వంద్వ సమాసం

(iii) కింది వాటిలో ద్వంద్వ సమాసానికి చెందిన ఉదాహరణ ఏది ?

(A) కోపాగ్ని

(B) త్రిజగములు

(C) కూరగాయలు

(D) అజాతపక్షులు

**7.** అలంకారాలకు చెందిన కింది వాటిలో **రెండు** ప్రశ్నలకు, సరైన జవాబులను గుర్తించి రాయండి : *2×1=2*

(i) ''ఆమె ముఖం చంద్ర బింబం వలె మనోహరంగా ఉన్నది'' – ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

(A) ఉపమాలంకారం

(B) క్రమాలంకారం

(C) అతిశయోక్తి అలంకారం

(D) అర్థాంతరన్యాసాలంకారం

(ii) కింది వాటిలో అతిశయోక్తి అలంకార లక్షణం ఏది ?

(A) ఒక వస్తువు యథార్థస్థితిని మించి వర్ణించి చెప్పడం

(B) ఉపమేయ, ఉపమానాలకు సామ్యంచెప్పడం

(C) ఒక క్రమాన్ని అనుసరించి పదాలను ఉపయోగించడం

(D) సామాన్య వాక్యాన్ని విశేష వాక్యంతో సమర్థించడం

(iii) క్రమాలంకారానికి మరొకపేరు ?

(A) ఉపమాలంకారం

(B) అర్థాంతరన్యాసాలంకారం

(C) యథాసంఖ్యాలంకారం

(D) అతిశయోక్తి అలంకారం

**8.** కింది జాతీయాలకు చెందిన ప్రశ్నలలో **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించండి : *4×1=4*

(i) రూపు మాపడం

(A) రూపాన్ని మార్చుకోవడం

(B) సమూలంగా నిర్మూలించక పోవడం

(C) సమూలంగా నిర్మూలించడం

(D) రూపాన్ని మార్చుకోకపోవడం

(ii) గుండెలు బరువెక్కడం

(A) గుండెలు బరువుగా ఉండడం

(B) గుండె ఆగిపోవడం

(C) విపరీతమైన సంతోషానికి లోనుకావడం

(D) మనస్సు కలత పడటం

(iii) అద్దం పట్టు

(A) అద్దాన్ని చేత్తో పట్టుకోవడం

(B) ప్రతిధ్వనించు

(C) ప్రతిస్పందించు

(D) ప్రతిఫలించు

(iv) అగ్రతాంబూలం

(A) మరణించు (B) ముందుగా గౌరవించు

(C) ఓర్వలేని స్థితి (D) తీవ్రమైన ప్రయత్నం

(v) వీనుల విందు

(A) మంచి విందు (B) రుచికరమైన విందు

(C) కంటికి ఇంపుగా (D) చెవులకు ఇంపుగా

**9.** కింది సామెతలకు చెందిన ప్రశ్నలలో **రెండు** ప్రశ్నలకు సరైన జవాబులు గుర్తించండి : *2×1=2*

(i) మనం మాట్లాడే తీరు బాగుండే అందరూ మనతో చక్కగా ఉంటారు

(A) తీగ లాగితే డొంకకదిలినట్లు

(B) నోరు మంచిదైతే ఊరు మంచిదవుతుంది

(C) మంత్రాలకు చింతకాయలు రాలవు

(D) ఎంత చెట్టుకు అంతగాలి

(ii) ఆలస్యం చేస్తే అమృతం కూడా విషంగా మారుతుంది.

(A) పొరుగింటి పుల్లకూర రుచి

(B) దూరపుకొండలు నునుపు

(C) ఆలస్యం అమృతం విషం

(D) చేను పండాలి ఇల్లునిండాలిను

(iii) ఎవరి పిల్లలు వాళ్ళకి ముద్దు

(A) కాకిపిల్ల కాకికి ముద్దు

(B) అడగనిదే అమ్మయిన పెట్టదు

(C) పెద్దలమాట చద్దన్నం మూట

(D) మొక్కై వంగనిది మానై వంగునా

**10.** కింది పదాలలో **రెండింటికి** సరైన పర్యాయ పదాలను ఎన్నుకొని రాయండి : *2×1=2*

(i) 'నేత్రము'

(A) అక్షి, కరము

(B) కర్ణము, చక్షువు

(C) కన్ను, నయనము

(D) జిహ్వ, లోచనము

(ii) స్త్రీ

(A) ఇంతి, కుంతి

(B) వనిత, పడతి

(C) మహిళ, క్రాంతి

(D) ఉవిద, సువిధ

(iii) అహిమకరుడు

(A) భూమి, నేల

(B) ఆదిత్యుడు, భాస్కరుడు

(C) పాతాళం, అధమలోకం

(D) నింగి, నేల

## విభాగం డి (Section D)

**11.** కింది వాటిలో **ఒక** ప్రశ్నకు జవాబు రాయండి : *1×2=2*

(i) వ్యవసాయదారుల కష్టాన్ని కవి ఏమని వివరించారు ?

(ii) మహిళావరణం రచయిత్రులు ఏఏ రంగాలకుచెందిన స్త్రీల వివరాలు సేకరించాలనుకున్నారు ?

**12.** కింది వాటిలో **ఒక** ప్రశ్నకు, క్లుప్తంగా జవాబు రాయండి : *1×4=4*

(i) చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలను వివరించండి.

(ii) 'గోరంతదీపాలు' కథానికలోని వృద్ధుని పాత్ర స్వభావాన్ని గొప్పదనాన్ని సొంతమాటల్లో రాయండి.

**13.** కింది వాటిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి: *2×3=6*

(i) అయితే యీ రూపాయిని గుణించి అణాలు చేయి.

(ii) దీనికేమైనను నిమిత్తములేక మానదు.

(iii) స్త్రీలను ఒక్కొక్కరుగా తల్చుకుని వాళ్ళశక్తికి ఆశ్చర్యపడతారు.

(iv) అదృష్టవంతుడికి కన్నీటితో అభిషేకం జరుగుతున్నప్పుడు.

**14.** కింది పద్యాలలో **ఒకదానికి** ప్రతిపదార్థం రాయండి : *1×7=7*

(i) తనచూపంబుధిమీద జాచి శ్రవణద్వంద్వంబురిక్కించి వం
చినచంచద్భుజముల్ సముత్కటకటీసీమంబులన్ బూన్చితో
కనభోవీథికి బెంచి యంఘ్రులిటియంగాబెట్టిబిట్టూదిగ్ర
క్కునకొండ యడంగద్రొక్కిపయికిం గుప్పించిలంఘించుచోన్

**లేదా (OR)**

(ii) అనవుడు నల్లనవ్వి కమలానన యిట్లను, లెస్సగాక, యో
మునివర ! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా
థునికృపపేర్మి నెందఱతిథుల్ చనుదెంచిన గామధేనువుం
బని గొనునట్లు పెట్టుదు నపారములైన యభీప్సితాన్నముల్

**15.** కింది వాటిలో **ఒక** ప్రశ్నకు, జవాబు రాయండి : *1×4=4*

(i) హనుమంతుడు సముద్రాన్ని లంఘించిన విధానాన్ని కవి ఎలా వర్ణించాడు ?

(ii) 'మాణిక్యవీణ' కవితాసారాంశాన్ని మీసొంతంటల్లో రాయండి.

**16.** కింది వాటిలో **రెంటింటికి** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి : *2×3=6*

(i) స్త్రీ రత్నముల్ పూజ్యులేయవమానంబు ఘటింపరాదు.

(ii) ఒకచోట నిలబడి దక్షిణం వైపు చూశాడు.

(iii) మోడులు చిగురించేలా పాడడం ఆరంభించిననాడు.

(iv) శివుని యర్ధాంగలక్ష్మి కాశియివ్వాటిమీదనాగ్రహముదగునె.

**17.** కింది వాటిలో **రెండు** ప్రశ్నలకు, వ్యాసరూప సమాధానాలను రాయండి : *2×4=8*

(i) ''భరతుని పాదుకా పట్టాభిషేకం'' గురించి రాయండి.

(ii) 'సీతాపహరణం' గురించి రాయండి.

(iii) హనుమంతుడు సీతాన్వేషణకై బయలుదేరిన విధమెట్టిది.

(iv) 'రామరావణ' యుద్ధాన్ని గురించి రాయండి ?